# ఈఎస్ఐ ఆస్పత్రి తనిఖీ



**కార్మిక శాఖ కార్యదర్శికి స్వాగతం పలుకుతున్న ఈఎస్ఐ ఆస్పత్రి అధికారులు, డాక్టర్లు**

**తిరుపతి తుడా:** నగరంలోని కార్మిక రాజ్య బీమా సంస్థ (ఈఎస్ఐ) ఆస్పత్రిని ఆదివారం కేంద్ర ప్రభుత్వ కార్మిక, ఉపాధి మంత్రిత్వ శాఖ కార్యదర్శి ఆర్తి అహూజ తనిఖీ చేశారు. ఆమెకు ఆస్పత్రి డాక్టర్లు, అధికారులు ఘన స్వాగతం పలికారు. ఆస్పత్రిలోని అత్యవసర విభాగం, ఆపరేషన్ థియేటర్లు, మహిళా, పురుషుల ఇన్‌పేషంట్ వార్డులను, ఓపీ విభాగం, ల్యాబ్, ఫిజియో థెరపీ, స్టోర్స్‌ను తనిఖీ చేసి పేషంట్ల రికార్డులను పరిశీలించారు. అనంతరం వార్డులో చికిత్స పొందుతున్న రోగుల నుంచి వైద్య సేవల కోసం ఎవరైనా డబ్బులు డిమాండ్ చేస్తున్నారా అంటూ ఆరా తీశారు. 2021లో గడువు ముగిసిన సర్జికల్, ల్యాబ్, డ్రెస్సింగ్స్ వంటి ఈఎస్ఐ సీ రేట్ కాంట్రాక్టు బుక్స్ పునరుద్ధరణ చేయాలని అధికారులకు సూచించారు. ఆస్పత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, ఏపీ, తమిళనాడు ఈఎస్ఐ కార్పొరేషన్ రాష్ట్ర రీజినల్ డైరెక్టర్లు వేణుగోపాల్, కిరణ్ కుమార్, తిరుపతి ప్రాంతీయ కార్యాలయ అధికారులు రాధాకృష్ణ, రజనీకాంత్ పాల్గొన్నారు.